ASBL LANDMARK The Great Upgrade

మహా సిటీ

నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఫిబ్రవరి, 2025 సంపుటి 14 , సంచిక 9

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LANDMARK The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

Kukatpally, Y Junction




~~8.5% Interest on Home Loan~~

Enjoy **0%** monthly interest on your Home Loan!

*Only for the first 100 buyers

Scan this QR to enjoy **the great upgrade**!


ASBL LANDMARK
THE GREAT UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved LIFESTYLE
Designed to give you more ameneties per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఫిబ్రవరి, 2025 సంపుటి 14 , సంచిక 9

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



VALENTINE'S DAY



ఢిల్లీని గెలిచిన బిజెపి 4 వ పేజీలో...




దావోస్ పెట్టుబడుల విలువ అక్షరాల 1 లక్ష 78 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి 6వ పేజీలో...




దావోస్‌లో చంద్రబాబు పర్యటన విజయవంతం... 8వ పేజీలో...




ఘనంగా బే ఏరియా తెలుగు అసోసియేషన్ సంక్రాంతి వేడుకలు 13వ పేజీలో...



ప్రధాని మోడీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనతో బంధం మరింత బలోపేతం 4వ పేజీలో...




ఉల్లాసంగా టాంటెక్స్ సంక్రాంతి సంబరాలు 14వ పేజీలో...

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# ఢిల్లీని గెలిచిన బిజెపి





ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గ్రాండ్ విక్టరీని నమోదు చేసుకుంది. డెబ్బయి అసెంబ్లీ సీట్లలో బీజేపీ మూడింట రెండు వంతులను సాధించి హస్తిన పీఠం అందుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 8 సీట్లే గెలిచిన బీజేపీ ఈసారి ఏకంగా 48 సీట్లు సాధించి అధికారంలోకి వస్తే, 62 స్థానా లతో అధికారంలో ఉన్న ఆప్ 22 సీట్లకు పడిపోయి పరాజయం పొందింది. అంతకు మించి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. 'కర్ణుని చావుకు సవా లక్ష కారణాలు' ఉండొచ్చేమోగానీ, కేజ్రీవాల్ ఓటమికి వేళ్ల మీద లెక్క బెట్టదగ్గ కారణాలే ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీజేపీ తన ఓటు షేరుని పెంచుకుంది. బీజేపీకి 46.69 శాతం ఓటు షేర్ వస్తే ఆప్ కి 43.44 శాతం ఓటు షేర్ వచ్చినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ కి. 6 శాతం పైగా ఓటు షేర్ దక్కితే ఇతరులకు మూడు శాతం ఓటు షేర్ లభించింది.

ఇక చూస్తే బీజేపీకి ఆప్ కి మధ్యన కేవలం మూడు శాతం ఓటు షేర్ తేడా మాత్రమే ఉంది. ఆప్ పట్ల వ్యతిరేకత పదేళ్ళ పాలన తరువాత యాంటీ ఇంకెంబెన్సీ ఉందని అదే ఫలితాలలో ప్రతిఫలించింది అని అంటున్నారు. ఆప్ ని ఈసారి మధ్యతరగతి తో పాటు చాలా వర్గాలు నెత్తిన పెట్టుకోలేదు. ఆప్ కి అసలైన ఓటు బ్యాంకు మిడిల్ క్లాస్. వారే ఎదురు తిరిగేసరికి ఆప్ నీరు కారింది అని అంటున్నారు. దాంతో ఆప్ ఈసారి చాలా చోట్ల ఓటమి పాలు కావాల్సి వచ్చింది. మరో వైపు బీజేపీ ఒక పద్ధతి ప్రకారం చేసిన ప్రచారం కూడా కాషాయం పార్టీకి అనుకూలించింది అని చెప్పాలి.దేశ రాజధాని ఢిల్లీని గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు పట్టరాని ఆనందంతో ఉంది. బహుశా పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర, ఢిల్లీ పొరుగునే ఉండే హరియాణాల కంటే ఈ గెలుపు వారికి బాగా కిక్ ఇచ్చిందని చెప్పాలి. దేశాన్ని ఏలుతున్నప్పటికీ.. ఒక పెద్ద కార్పొరేషన్ సైజ్ ఉండే ఢిల్లీని పదేళ్లుగా గెలుచులేకపోవడం కాషాయ పార్టీకి ఇన్నాళ్లూ తలవంపులుగా ఉంది. ఇప్పుడది నెరవేరింది. మరోవైపు ఈ ఎన్నికల్లో తక్కువ మెజారిటీ నమోదైన అసెంబ్లీ స్థానాల సంఖ్య 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి బాగా పెరిగింది. ఏకంగా 24 స్థానాల్లో మెజారిటీ 10,000 లోపే నమోదైంది. 2020 ఎన్నికల్లో వీటి సంఖ్య 15 మాత్రమే! సదరు 24 స్థానాల్లో 16 బీజేపీ సొంతం కాగా ఆప్‌కు 8 మాత్రమే దక్కాయి. అంతేకాదు, 2020లో 33 స్థానాల్లో 10 వేలకు మించి మెజారిటీ రాగా ఈసారి అది 29 స్థానాలకు తగ్గింది.

ఈసారి 13 అసెంబ్లీ స్థానాల్లో 5,000 ఓట్ల లోపు మెజారిటీ నమోదైంది. అదే సమయంలో మరోవైపు భారీ మెజారిటీతో గెలిచిన స్థానాల సంఖ్య కూడా తగ్గింది. 2020లో 22 చోట్ల 25,000కు పైగా మెజారిటీ నమోదైతే ఈసారి అది 17 స్థానాలకు పరిమితమైంది. అతి తక్కువగా సంగం విహార్ స్థానంలో బీజేపీ నేత చందన్ కుమార్ చౌదరి కేవలం 344 ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. త్రిలోక్‌పురీలో 392, జంగ్‌పురాలో 675 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈ రెండు సీట్లూ బీజేపీ ఖాతాలోకే వెళ్లాయి. మాటియా మహల్‌లో మొహమ్మద్ ఇక్బాల్ (ఆప్) 42, 724 ఓట్ల మెజారిటీ సాధించారు. వేయిలోపు మెజారిటీలు 2020లో రెండే నమోదు కాగా ఈసారి మూడుకు పెరిగాయి. 5,000 లోపు మెజారిటీలు 20 20లో 7 కాగా 10కి పెరిగాయి. 5,000 నుంచి 10,000 మెజారిటీ విజయాలు 6 నుంచి 11కు పెరిగాయి.

బీజేపీ 1993లో గెలిచి 1998లో అధికారం పోగొట్టుకుంది. ఆ తరువాత నుంచి ఇప్పటికి 27 ఏళ్ళ పాటు అధికారం రుచి చూడలేదు. దేశంలో బీజేపీ గెలిచినా ప్రధాన్ సహా కేంద్ర మంత్రులు అంతా ఉండే ఢిల్లీలో మాత్రం పాలన వేరే వారి చేతులలో ఉండేది. బీజేపీకి ఇది ప్రతిష్టగా మారింది. ఎందుకు గెలవలేకపోతున్నామన్నది ఒక కసిగా మారి ఢిల్లీ పీఠాన్ని ఈసారి బద్దలు కొట్టాల్సిందే అన్న నిర్ణయానికి వచ్చింది. ఇక కేజ్రీవాల్ చూస్తే ఆయన పరిపాలన పట్ల కొన్ని వర్గాలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు అన్నది ఫలితాలను బట్టి అర్థం అవుతోంది. కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన తప్పులకు భారీ మూల్యం చెల్లించుకున్నారు అని అంటున్నారు. ముఖ్యమంత్రిగా పనిచేయడానికి ప్రజలు అవకాశం ఇస్తే ఆయన బీజేపీ పెద్దల మీద కేంద్ర ప్రభుత్వంతో జాతీయ స్థాయిలో వివాదాలకు దిగడం పట్ల కూడా జనాలు వ్యతిరేకంగా ఉన్నారని అంటున్నారు కేంద్రంతో సయోధ్యగా ఉండి అభివృద్ధి చేయాల్సింది వారితో విభేదించి అభివృద్ధి బలి పెట్టారన్న చర్చ కూడా సాగింది. దాంతో పాటు బీజేపీ ఎటూ కేంద్రంలో ఉంది. ఢిల్లీలో కూడా అదే పార్టీని తెచ్చుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది కదా అన్న ఆలోచనతోనే ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారని అంటున్నారు. ఢిల్లీలోనూ కేంద్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ అన్న బీజేపీ నినాదానికి సగటు ఓటరు ఎట్రాక్ట్ అయ్యారని కూడా అంటున్నారు. అయితే ఇంతటి వ్యతిరేకతలోనూ ఆప్ 43 శాతం ఓటు షేరుని తెచ్చుకోవడం మామూలు విషయం కాదనే అంటున్నారు.

మరోవైపు ఢిల్లీకి ఆప్ తరఫున మహిళా సీఎం గా అతిషీ కొద్ది నెలల పాటు పాలించారు. అంతకు ముందు పదిహేనేళ్ళ పాటు కాంగ్రెస్ నుంచి షీలా దీక్షిత్ ఢిల్లీ సీఎం గా పనిచేసి సుదీర్ఘ కాలం ఒక మహిళ ఢిల్లీ ఏలిన రికార్డుని సొంతం చేసుకున్నారు. దాని కంటే తొలి మహిళా సీఎం గా సుష్మా స్వరాజ్ బీజేపీ జమానాలో దాదాపుగా రెండు నెలల పాటు పనిచేశారు. ఇపుడు అదే బీజేపీ నుంచి మరో మహిళా నాయకురాలికి సీఎం పదవి ఇస్తారన్న ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది.

## ప్రధాని మోడీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనతో బంధం మరింత బలోపేతం





భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన కోసం ప్యారిస్ చేరుకున్నారు. ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ఫ్రాన్స్, అమెరికాల్లో ఆయన పర్యటించనున్నారు. ఫ్రాన్స్లో రెండు రోజుల పాటు పర్యటించనున్న ఆయన, ఆ తర్వాత అమెరికాకు వెళ్లనున్నారు. ప్రధాని మోదీ ప్యారిస్ చేరుకున్న సందర్భంగా భారతీయ సముదాయం ఘనస్వాగతం పలికింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి వారు సంయుక్తంగా అధ్యక్షత వహించనున్నారు. భవిష్యత్ టెక్నాలజీపై భారత్, ఫ్రాన్స్ మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించే అవకాశం ఉంది. ఇది ప్రధాని మోదీ ఆరవసారి ఫ్రాన్స్ పర్యటన కావడం విశేషం.


SUMADHURA
PALAIS ROYALE
SUMADHURA®
BUILDING PERMIT
No. BPO/72/2023
(TSIIC - PUPPALAGUDA)
TG RERA REGISTRATION
No. P024000008107
Website: https://rera.telagana.gov.in
100% bespoke homes for the 1% who create legacies
Floating Branded Clubhouse
100% Green Landscape
Pinnacle of Contemporary Elegance
7.35 Acres | 4 & 5 BHK Residences | 3,800 - 6,610 sqft. | 523 Luxurious Apartments
Scan for location
Financial District, Hyderabad 7901 170 005
www.sumadhurapalaisroyale.com
Disclaimers: All information, images and visuals shown are only architect's impression. T&C Apply
MEMBER
NAREDCO
CREDAI
HYDERABAD

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vourne:14 February : 2025 Issue:9



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# దావోస్ పెట్టుబడుల విలువ అక్షరాల 1 లక్ష 78 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో...

**దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం రికార్డ్ ఒప్పందాలు చేసుకున్నది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. దావోస్ వేదికగా ఇదే రికార్డ్ కావటం విశేషం. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలోని బృందం.. ఏకంగా 10 ఒప్పందాలు చేసుకున్నది. పెట్టుబడుల విలువ అక్షరాల ఒక లక్షా 32 వేల కోట్లు అయితే.. ఈ పెట్టుబడుల వల్ల 46 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే భారీ పెట్టుబడుల రికార్డ్ నమోదైంది. 2024లో జరిగిన దావోస్ పర్యటనలో రాష్ట్రానికి 40 వేల 232 కోట్ల పెట్టుబడులు వస్తే.. 2025లో జరిగిన దావోస్ పర్యటన ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు తీసుకురావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలోని తెలంగాణ రైజింగ్ బృందం దావోస్ లో పలువురు పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకట్టుకుంది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్ ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది.**

ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను రేవంత్ బృందం సాధించింది. అన్ని రంగాలకు అనుకూల వాతావరణమున్న హైదరాబాద్ మహా నగరాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెబుతూ పెట్టుబడులకు చేసుకున్న ఒప్పందంతో నిరూపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ఈసారి విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలతో తెలంగాణ కొత్త రికార్డు నెలకొల్పింది. గత ఏడాది దావోస్‌లో తెలంగాణ రాష్ట్రం సాధించిన పెట్టుబడుల మొత్తం కంటే ఇది రెండింతలు. అదానీ గ్రూప్, జెఎస్‌డబ్ల్యు, వెబ్ వర్క్స్, టాటా టెక్నాలజీస్, BL ఆగ్రో, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్, క్యూసెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

**సన్ పెట్రో కెమికల్స్ :** ఈ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు రానున్నాయి.

**అమెజాన్ వెబ్ సర్వీసెస్ :** ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో రూ.60,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ వెబ్










సర్వీసెస్ ముందుకొచ్చింది.

**కంట్రోల్ ఎస్ :** ఈ సంస్థ తెలంగాణలో అత్యాధునిక AI డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుండగా.. అందుకు రూ.10,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. తద్వారా 3,600 మందికి ఉపాధి లభించనుంది.

**జేఎస్‌డబ్ల్యూ :** రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు కానుంది. ఇది రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో క్రియాశీలకంగా మారనుంది. అందుకు రూ.800 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా.. 200 ఉద్యోగాలు రానున్నాయి.

**స్కైరూట్ ఏరో స్పేస్ :** తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ ఏర్పాటు చేయనుంది. దాని కోసం రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది.

**మేఘా ఇంజినీరింగ్ :** మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్‌తో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్, అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయనుంది. అందుకు రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఫలితంగా 5,250 మందికి ఉపాధి దొరకనుంది.

హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ : హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు రేవంత్ సర్కార్ ఆ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా 5,000 మందికి ఉపాధి లభించనుంది.

**విప్రో :** హైదరాబాద్‌లో విప్రో కంపెనీ తన సేవలను విస్తరించబోతున్నది. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తుండగా.. దీని ద్వారా 5,000 మందికి ఉద్యోగాలు దొరకనున్నాయి.

**ఇన్ఫోసిస్ :** హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సైతం విస్తరిస్తున్నారు. పోచారంలోని ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్ ఓపెన్ కోసం ఆ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడులు పెడుతున్నది. ఫలితంగా 17,000 ఉద్యోగాలు రాబోతున్నాయి.

**యూనీ లివర్ కంపెనీ :** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఈ సంస్థ ముందుకొచ్చింది. అదే విధంగా రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. వీటిలో దాదాపు 1,000 ఉద్యోగాలు రాబోతున్నాయి.

**టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ :** హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలోనే 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు అవుతోంది. అందుకోసం ఈ సంస్థ రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.



**ఉర్సా క్లస్టర్స్ :** అమెరికాకు చెందిన మరో కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. అందుకు రూ.5,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

**బ్లాక్‌స్టోన్ :** ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది.

అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ) : అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను ఈ సంస్థ ఏర్పాటు చేయనుండగా.. ఇందుకు రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నది.

**ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ :** ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా హైదరాబాద్‌లో కొత్త ఆఫీసు ఏర్పాటు చేయనున్నది.

సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ : సంగారెడ్డిలో ప్రస్తుతం ఉన్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటును చేయబోతున్నట్లు తెలుస్తున్నది.

**ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**

దావోస్‌లోని 'ప్రపంచ ఆర్థిక వేదిక' వార్షిక సదస్సులో ఈసారి తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'తెలంగాణ అంటే వ్యాపారం తెలంగాణ మీన్స్ బిజినెస్' ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన రాష్ట్ర పెవిలియన్ దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతోపాటు అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులు, ఇక్కడి అనుకూలతలను చాటిచెప్పేలా అందంగా తీర్చిదిద్దారు. అభివృద్ధి నినాదాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ప్రదర్శించారు. దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్‌కు ఉన్న ప్రత్యేకతలు, ఆకర్షణలను కళ్లకు కట్టేలా బ్యాక్ గ్రౌండ్ వాల్ పోస్టర్లను అమర్చారు.




**నైపుణ్యాలకు కొదవ లేదంటూ..**

రాష్ట్ర ప్రభుత్వం 'స్కిల్స్ డెవలప్‌మెంట్'కు ఇచ్చిన ప్రాధాన్యాన్ని తెలియజేసింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో దేశంలోనే మొట్ట మొదటగా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతోపాటు ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలను ఈ జాబితాలో ప్రస్తావించారు.

తెలంగాణలో పెట్టుబడులకు ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాలను ఇందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన చిన్న, మధ్యతరహా పరిశ్రమల విధానంతోపాటు, ఎలక్ట్రిక్ వెహికల్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు,



ఇంధన రంగాల అభివృద్ధికి ప్రోత్సాహకాలు, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులకు సులభమైన సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ఈ పెవిలియన్‌లో పొందుపర్చారు. దేశంలోనే ఉన్నత జీవన ప్రమాణాలు అందుబాటులో ఉన్న అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్. చారిత్రకంగా, సాంస్కృతికంగా, వారసత్వంగా దీనికి ఉన్న ప్రాధాన్యతలు, ఇక్కడి కళా సంపదను ప్రచారం చేయటంతో పాటు.. గ్రేటర్ సిటీ అభివృద్ధి కోసం నిర్దేశించుకున్న భవిష్యత్ లక్ష్యాలను విశ్లేషించారు. భద్రతతోపాటు తక్కువ జీవన వ్యయం ఉన్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలిచింది. నగరం ఏర్పడినప్పటి నుంచి ఎదిగిన తీరును పేర్కొంటూ.. చార్మినార్‌తోపాటు సికింద్రాబాద్ క్లాక్ టవర్, హైటెక్ సిటీ.. అధునాతన ఫ్యూచర్ సిటీ నమూనాను తలపించే వాల్ పోస్టర్.. తదితరాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యానికి అనుగుణంగా ఫ్యూచర్ సిటీ 14 వేల ఎకరాల్లో విస్తరిస్తుందని, ఇందులో 6 వేల ఎకరాల్లో అటవీ పరిరక్షణ ఎకో జోన్ ఉంటుందని, ఇది దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని ఈ వేదిక ద్వారా చాటిచెప్పారు. ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ టూరిజం, ఎకో-టూరిజం వంటి ప్రత్యేక జోన్లతో 'వర్క్, లివ్, లెర్న్, ప్లే' కాన్సెప్ట్‌పై ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ఈ వేదిక ద్వారా ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలియజేశారు.

**ప్రపంచంతోనే మాకు పోటీ...రేవంత్ రెడ్డి**

సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడాలన్నదే తెలంగాణ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్ లో జరిగిన "కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్" రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ఈ మేరకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ గారితో కలిసి ఒకే వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు గారు, అలాగే మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ గారితో వేదికను పంచుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. మేము సరిహద్దులతో పాటు నదులు, కృష్ణా మరియు గోదావరి నీటిని కూడా పంచుకుంటున్నాం. ఈ నదులు మహారాష్ట్ర నుండి ప్రారంభమై, తెలంగాణలోకి ప్రవేశించి, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తాయి. అందువల్ల, మేం అభివృద్ధి సాధించడమే మా మొదటి ప్రాధాన్యత" అని శ్రీ రేవంత్ రెడ్డి వివరించారు.

# దావోస్‌లో చంద్రబాబు పర్యటన విజయవంతం...

## పలువురితో భేటీలు...ప్రసంగాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనను చేపట్టారు. ఆయన పర్యటన విజయవంతంగా ముగిసింది. తన పర్యటనలో ఆయన ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడంతోపాటు పలువురితో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులుకు ఉన్న అవకాశాలను తెలియజేశారు. వారిని రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ఇమేజ్‌ను ఎపి బ్రాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలియజేశారు.**



మరోవైపు రాష్ట్ర ఐటీశాఖల మంత్రి లోకేష్ కూడా పలువురితో సమావేశమై రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులుపెట్టాల్సిందిగా కోరారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు, పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ-సహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. దావోస్ ముందు జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. స్విస్ టెక్స్‌టైల్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం 'స్విస్ టెక్స్‌ట్కెల్స్'కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం పలికారు.



### బిల్ గేట్స్‌తో...

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

స్వర్ణాంధ్ర 2047 విజన్ లో మేము కూడా భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని టాటా సన్స్ అండ్ టాటా



గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ-నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట, విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వెల్స్‌పన్ వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఎప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్ విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు.

### గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఆంధ్రప్రదేశ్ బెస్ట్

వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) సదస్సులో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ను గూగుల్ క్లౌడ్ వంటి సాంకేతిక సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా పరిగణించాలని కోరారు. గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో జరిగిన సమావేశంలో, గూగుల్ సర్వర్ల కోసం కస్టమ్ చిప్స్ అభివృద్ధి చేయడానికి విశాఖపట్నంలో ఒక డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. గూగుల్ సర్వర్ సరఫరా గొలుసును ఏకీకృతం చేయడానికి రాష్ట్రంలో తయారీ యూనిట్ స్థాపించాలనీ ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.


KOLLUR,
HYDERABAD
RADHEY
GROUP
BUILT ON TRUST
A PROMISING INVESTMENT
OPPORTUNITY IN HYDERABAD
from the house of Radhey Group!
HYDERABAD'S FIRST KID-VENTURE HOMES
RADHEY
skye
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres | 7 Towers
1419 Units | 1325 to 2610 Sft
9513 08 08 08
RERA No: P01100006237
www.radheyconstructions.com/skye
THE MELODY OF LUXURY,
READY TO BE DELIVERED SOON.
114
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres | 292 Villas
220-800 Sq.Yds | 3756 to 6500 Sft
9100 52 52 52
RERA No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com




# నాట్స్ 5కె రన్ కు మంచి స్పందన

అమెరికాలో తెలుగువారిని ఒక్కటి చేసేందుకు నాట్స్ అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే టంపాలో నాట్స్ నిర్వహించిన 5కె రన్‌కి మంచి స్పందన లభించింది. ఈ టంపా నాట్స్ విభాగం ఆధ్వర్యంలో లోపెజ్ పార్క్ వద్ద నుంచి ఈ 5కె రన్ ప్రారంభమైంది. టంపాలో ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ మాధవి శేఖరం జ్ఞాపకార్థం ఈ 5కె ను నిర్వహించింది. దాదాపు 100 మందికి పైగా తెలుగువారు ఈ 5కె రన్‌లో పాల్గొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్య అవశ్యకతను కూడా ఈ 5కె రన్ ప్రారంభంలో నాట్స్ నాయకులు వివరించారు. 5%ఖ% రన్ తర్వాత తెలుగు వారు తమ కుటుంబం స్నేహితులతో కలిసి పుషప్‌లు, స్క్వాట్‌లు చేయగలిగారు. ఒలింపియన్, బోస్టన్, ఎన్ వైసీ మారథాన్ ఛాంపియన్ అయిన మెబ్ కెఫ్లెజిఘి ఈ 5కె రన్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అన్నింటికి కన్నా ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమైందని, ప్రతిరోజు నడక, పరుగు ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంపొందిస్తాయని మెబ్ తెలిపారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ రన్ పేరుతో నిర్వహించిన ఈ రన్‌పై మెబ్ ప్రశంసలు కురిపించారు. నాట్స్ ఇలాంటి రన్ ఏర్పాటు చేయడంపై ఈ రన్‌లో పాల్గొన్న తెలుగువారంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ రన్‌ని విజయవంతం చేసినందుకు నాట్స్ టంపా బే కోర్ వాలంటీర్లకు నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రన్‌కు మద్దతు ఇచ్చిన స్థానిక సంస్థలు ఎఫ్.ఐ.ఏ, మాటాలకు కూడా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 5కె రన్‌కి మంచి స్పందన రావడంతో టంపా నాట్స్ విభాగం ప్రతి సంవత్సరం ఈ రన్ నిర్వహించాలని యోచిస్తోంది.

నాట్స్ బోర్డు చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, మాటా చాప్టర్ ప్రెసిడెంట్ టోనీ జన్ను, నాట్స్ మాజీ చైర్మన్, %చీఋ% సెలబ్రేషన్స్ 2025 కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ బోర్డు గౌరవ సభ్యులు డా. కొత్త శేఖరం, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్, నాట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సెక్రటరీ డి. మల్లాది, నాట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్/భాను ధనుల లిప్కెటింగ్), రాజేష్ కాండ్రు, కోశాధికారి సుధీర్ మిక్కిలినేని, జోనల్ వైస్ ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ సుమంత్ రామినేని, అడ్వైజరీ కమిటీ సభ్యులు ప్రసాద్ ఆరికట్ల, సురేష్ బొజ్జా, విజయ్ కట్టా, కోర్ టీమ్ కమిటీ శ్రీనివాస్ అచ్చి, భాస్కర్ సోమంచి, భార్గవ్ మాధవరెడ్డి, అనిల్ అరెమండ, భరత్ ముద్దన, మాధవి సుధీర్ మిక్కిలినేని, మర్ల గద్దారెడ్డి, మున్నంగి, ప్రసాద్ నేరళ్ల, రవి కలిదిండి, కిరణ్ పొన్నం, నవీన్ మేడికొండ తదితరులు ఈ రన్‌లో పాల్గొన్నారు. 5కె రన్‌ని దిగ్విజయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన వారందరిని నాట్స్ ప్రెసిడెంట్ మదన్ పాములపాటి అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎగ్జిక్యూటివ్ మీడియా సెక్రటరీ మురళీ కృష్ణ మేడిచెర్ల, కిషోర్ నార్నె, వెబ్ టీమ్ రవికిరణ్ తుమ్మల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సెయింట్ లూయిస్ ఫుడ్ బ్యాంకుకి నాట్స్ ఫుడ్ డోనేషన్

భాషే రమ్యం.. సేవే గమ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా మిస్సోరీలో ఈ ఆదివారం నాడు ఫుడ్ డ్రైవ్ నిర్వహించింది. స్థానిక తెలుగు వారితో కలిసి మిస్సోరి నాట్స్ విభాగం చేపట్టిన ఈ ఫుడ్ డ్రైవ్‌కి మంచి స్పందన లభించింది. నాట్స్ ఫుడ్ డ్రైవ్ ద్వారా సేకరించిన ఆహారాన్ని సెయింట్ లూయిస్ ఫుడ్ బ్యాంక్‌కు విరాళంగా అందించింది. నాట్స్ ఇచ్చిన ఆహారాన్ని అనాధలకు, పేదలకు సెయింట్ లూయిస్ ఫుడ్ బ్యాంక్ అందించనుంది. నాట్స్ సమాజసేవలో భాగంగా డా.సుధీర్ అట్లూరి, రమేష్ బెల్లం, సంకీర్త్ కట్కం తదితరులు చేపట్టిన ఈ ఫుడ్ డ్రైవ్‌పై సెయింట్ లూయిస్ ఫుడ్ బ్యాంక్ అధికారులు ప్రశంసల వర్షం కురిపించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. మిస్సోరీలో ఫుడ్ డ్రైవ్ నిర్వహించిన నాట్స్ నాయకులను, సహకరించిన వాలంటీర్లను నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ ప్రెసిడెంట్ మదన్ పాములపాటి ప్రత్యేకంగా అభినందించారు.





# నార్త్ కరోలినాలో ఘనంగా రంగోలి పోటీలు

అమెరికాలో తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా నార్త్ కరోలినా రాష్ట్రం లోని కారీ లో సాయి మందిరంతో పాటు షార్లెట్లోని శ్రీ సాయి గురుదేవ్ దత్త మందిరంలో రంగోలీ పోటీలు జనవరి 19 ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాట్స్ కాన్సస్ విభాగం ఈ రంగోలి పోటీలను నిర్వహించింది. నార్త్ కరోలినా లోని తెలుగు మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. తమ సృజనాత్మకతను ప్రదర్శించి.. తెలుగు సంప్రదాయలను ప్రతిబింబించే ఎన్నో ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో అత్యుత్తమంగా ఉన్న నాలుగింటిని ఎంపిక చేసి.. వాటిని వేసిన మహిళలకు నాట్స్ బహుమతులు పంపిణి చేసింది. నాట్స్ కాన్సస్ మహిళా నాయకత్వం ఈ రంగోలి పోటీలను దిగ్విజయంగా నిర్వహించింది. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని నాట్స్ అభినందించింది. రంగోలి పోటీలను చక్కగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టెక్సాస్‌లో వీధిని శుభ్రం చేసిన నాట్స్

## సామాజిక బాధ్యత పెంచేలా అడాప్ట్ ఏ స్ట్రీట్

భాషే రమ్యం.. సేవే గమ్యం నినాదంతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్.. తాజాగా తన సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 2 వ తేదీ ఆదివారం నాడు ఫ్రిస్కో, టెక్సాస్‌లో అడాప్ట్ ఏ స్ట్రీట్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించింది. తెలుగు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచేందుకు నాట్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. 50 మందికి పైగా స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, టీల్ %ు% లెగసీ మధ్య రెండు మైళ్ల దూరం ఉన్న ఫీల్డ్స్ పార్క్‌వే వీధిని శుభ్రం చేశారు. అందులో సగం మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం విశేషం. పరిసరాల పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు నేర్పించగలగటం ముఖ్య ఉద్దేశ్యమని టెక్సాస్ నాట్స్ సభ్యులు పేర్కొన్నారు. డల్లాస్ చాప్టర్ కోఆర్డినేటర్లు స్వప్న కాట్రగడ్డ , శ్రవణ్ నిడిగంటి లు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన వారరందరికి కృతజ్ఞతలు తెలిపారు. డల్లాస్ చాప్టర్ వారు చేస్తున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు స్వాగత్ బిర్యానీస్, వేల్యూ ఫైనాన్సియల్ సర్వీసెస్, ఆర్కా చిల్డ్రన్స్ అకాడమి, హిందు సైట్, కోపెల్ చెస్ క్లబ్, మరియు ఫార్మ్2కుక్ లకు డల్లాస్ చాప్టర్ సభ్యులు ధన్యవాదాలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాట్స్ బోర్డ్ డైరక్టర్ రాజేంద్ర మాదాల, డల్లాస్ టీం అడ్వైజర్ కవిత దొడ్డ, నాట్స్ జాతీయ జట్టు నుండి సహ కోశాధికారి రవి తాండ్ర, నాట్స్ మీడియా రిలేషన్స్ నేషనల్ కోఆర్డినేటర్ కిషోర్ నారె, నాట్స్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ సత్య శ్రీరామనేని, డల్లాస్ చాప్టర్ సభ్యులు బద్రి బియ్యపు, పావని నున్న, కిరణ్ నారె, శివ మాధవ్, వంశీ కృష్ణ వేనాటి, సాయిలక్ష్మి నడిమింటి మరియు ఇతర నాట్స్ డల్లాస్ సభ్యులు పాల్గొన్నారు.

నాట్స్ డల్లాస్ చాప్టర్ సమాజ సేవలో ముందుండి, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు చేస్తున్న కృషిని నాట్స్ బోర్డ్ డైరెక్టర్, నాట్స్ పూర్వ అధ్యక్షులు బాపు నూతి ప్రశంసించారు. అడాప్ట్ ఏ స్ట్రీట్ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన అందరిని నాట్స్ అధ్యక్షులు మదన్ పాములపాటి, నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అభినందించారు.






# ఐర్లాండ్‌లో వాసవి సమాఖ్య పల్లకిసేవ

శ్రీ వాసవి సమాఖ్య ఐర్లాండ్ వారి ఆధ్వర్యంలో విశ్వరూపిణి, శ్రీమత్ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి, ఆర్తజన బాంధవి, ఆశ్రితకల్పవల్లి, లలితా పరాభట్టారిక స్వరూపిణి అయిన శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అగ్నిప్రవేశ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాఘ శుద్ధ విదియ రోజు వంద మందికి పైగా వాసవి మాత భక్తులు, కార్యక్రమ నిర్వాహక సభ్యులందరు కలిసి స్థానిక వీహెచ్‌సీసీఐ ఆలయానికి చేరుకొని అక్కడ మొదటగా విశ్వశాంతి కోసం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి హోమము,అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. తరువాత అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజలు, అష్టోత్తరం, లలిత సహస్రనామ పఠనము, సామూహిక కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు.

# భారత సంతతి గాయనికి గ్రామీ పురస్కారం



సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన త్రివేణి అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ XCX అవార్డును దక్కించుకుంది.




# జపాన్‌లో సంక్రాంతి సంబరాలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (తాజ్) ఆధ్వర్యంలో హిగాషి ఒజీమాలో సంక్రాంతి వేడుకలు జరిగాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిల్లలకి డ్రాయింగ్, పెద్దలకు కబడ్డీ, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జపాన్ వీధుల్లో తెలుగు మహిళలు వేసిన రంగవల్లులు తిలకించేందుకు అక్కడి వారు పెద్ద సంఖ్యలో వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు .ముఖ్యంగా పతంగుల పండుగపై జపనీయులు ఎక్కువ ఆసక్తిని ప్రదర్శించినట్టు వెల్లడించారు. ఈ పండుగను ఏటా నిర్వహిస్తున్నప్పటికీ అది తెలుగు వారికి మాత్రమే పరిమితమయ్యేది. అయితే, ఈ ఏడాది సంక్రాంతిలో జపనీయులు ఎక్కువ మంది పాల్గొని వేడుకను జరుపుకున్నారు. మూడు రోజుల సంక్రాంతి సంబరాల పుణ్యమా అని జపాన్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు అందరూ ఒకే చోట చేరడంతో తమకు సొంత గ్రామాల్లోనే ఉన్న అనుభూతి కలిగిందన్నారు. ప్రతి పండుగను క్రమం తప్పకుండా నిర్వహించి వాటిల్లో జపనీయులను భాగం చేస్తామని అన్నారు.




## తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

తెలంగాణ కెనడా అసోసియేషన్ (TCA) ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తీన్మార్ సంక్రాంతి పేరుతో మైఖేల్ పవర్ సెకండరీ స్కూల్, ఎటోబికోలో సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలను తెలంగాణ కెనడా అసోసియేషన్ కమిటీ కార్యదర్శి శంకర్ భరద్వాజ పోపూరి ప్రారంభించారు. గుప్తేశ్వరి వాసుపిల్లి, శ్రీమతి పద్మజ వరదా, సమత కాకర్ల, శ్రీమతి కస్తూరి ఛటర్జీ, మాధురి చాతరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీతన్ పూల, ఆర్యన్ పూల గణేష వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, ముగ్గులు, వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గుప్తేశ్వరి వాసుపిల్లి పర్యవేక్షించారు. వందమందికి పైగా చిన్నారులకు భోగి పళ్లు పోసి ఆశీర్వచనాలను అందించారు.

తెలంగాణ కెనడా అసోసియేషన్ స్పాన్సర్ NCPL అధినేత రాంబాబు వాసుపిల్లి 2025 టొరెంటో తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించి, కమిటీ సభ్యులకు అందజేశారు. తీన్మార్ సంక్రాంతి ఉత్సవాలను సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు సహకారంతో రంజని కందూరి, రాహుల్ బాలనేని, మాధురి చాతరాజు నాలుగు గంటల పాటు యాంకరింగ్ చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో పోటీలకు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు అనూహ్యమైన స్పందన లభించింది. వేడుకలో గెలిచిన వారందరికీ చివరిలో బహుమతులు అందజేశారు. ఫ్యాన్సీ డ్రెస్ బహుమతి స్పాన్సర్గా వ్యవహరించిన విభూతి ఫాబ్ స్టూడియో వారిని తెలంగాణ కెనడా అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ మన్నెం గారు శాలువాతో సత్కరించి మొమెంటో బహుకరించారు.




## కాన్సాస్ సిటీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కాన్సాస్ సిటీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో స్థానిక హిందూ దేవాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఆడవారికి ముగ్గుల పోటీలు, పిల్లలకు చదరంగం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలు జరుగుతున్నంతసేపూ కళాకారులు మాతృదేశంలో తమ సంక్రాంతి సంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు. తెలుగు సంఘం అధ్యక్షురాలు శ్రావణి మేక ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రముఖ సినీ నటులు మురళీమోహన్ కుమార్తె మధు బిందు తుమ్మల, నందిని పచ్చళ్ల, అను ఆర్నిపల్లి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరించిన సంఘం కార్యవర్గం సభ్యులకి, స్పాన్సర్లకు సంఘం అధ్యక్షురాలు శ్రావణి మేక, ట్రస్ట్ ఛైర్ శ్రీని పెనుగొండ ధన్యవాదాలు తెలిపారు.

## డాలస్‌లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



టెక్సాస్ రాష్ట్రంలోని డాలస్‌లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనవరి 26వ తేదీ ఆదివారం దేశంలోనే అతి పెద్దదైన జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి వందలాది మంది ప్రవాస భారతీయులు హాజరయ్యారు. మహాత్మాగాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ తోటకూర జాతీయ జెండాను ఎగురవేశారు.

అనంతరం డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. చలి తీవ్రంగా ఉన్నప్పటికీ ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాస భారతీయలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగంలోని అవతారిక, 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలు.. మొత్తం 251 పేజీలున్న భారత రాజ్యాంగం.. దేశ పరిపాలనకు సంబంధించిన ప్రామాణిక గ్రంథమని ఆయన అభివర్ణించారు. దీనిలో ప్రభుత్వ నిర్మాణం, అధికారాలు, విధులు, ప్రభుత్వ సంస్థల విధులతోపాటు పౌర హక్కులను సైతం వివరించారని ఈ సందర్భంగా డాక్టర్ తోటకూర ప్రసాద్ సోదాహరణగా విపులీకరించారు. 1950, జనవరి 26వ తేదీన భారత రాజ్యంగం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ రాజ్యాంగ రచన వెనుక ముసాయిదాను రూపొందించిన బ్రిటిష్ ప్రభుత్వంలో నాటి ఇండియన్ సివిల్ సర్వెంట్ సర్ బెనెగళ్ నర్సింగరావు (బి.ఎన్ రావు) కృషి, ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశేష సేవలందించారని చెప్పారు. అలాగే ఈ కమిటీలోని సభ్యులు అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్. గోపాలస్వామి, కే.ఎం మున్షి, మహ్మద్ సాదుల్లా, బీ.ఎల్ మిట్టల్, డీ.పీ ఖైతాన్‌లు అభినందనీయులని ఆయన పేర్కొన్నారు.ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభ్యర్థన మేరకు ప్రముఖ చేతి రాత నిపుణుడు 'ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా' తన సొంత దస్తూరితో ఆరు నెలల పాటు శ్రమించి హిందీ, ఆంగ్ల భాషలలో వ్రాసిన మన భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని డాక్టర్ ప్రసాద్ తోటకూర స్పష్టం చేశారు.

# ఘనంగా బే ఏరియా తెలుగు అసోసియేషన్ సంక్రాంతి వేడుకలు

బే ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా మ-ంగిశాయి. అమెరికాలో సైతం అచ్చ తెలుగుదనం ఉట్టిపడేలా ఆహ్లాదకర వాతావరణంలో అంగరంగ వైభవంగా ఈ సంబరాలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా వంటల పోటీలు, రంగవల్లి ముగ్గుల పోటీలు, పాటల పోటీలు, బొమ్మల కొలువు, మెలోడీ పాటల పల్లకి వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. సంగీత కచేరీ, క్లాసికల్ డాన్స్ బ్యాలెట్, జానపద నృత్యాలు, వేదికపై గేమ్ షో, డ్యాన్సులు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సందర్భంగా ప్రత్యేకంగా వండిన 36 రకాల రుచికరమైన వంటకాలతో కూడిన విందు భోజనాన్ని ఆహూతులు ఆరగించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమై రాత్రి 9:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 1000 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. ఆడిటోరియం మొత్తం సంక్రాంతి పండుగ వాతావరణం కనిపించేలా తెలుగు లోగిళ్లను తలపించేలా ఆడిటోరియాన్ని అద్భుతంగా అలంకరించారు

ప్రధాన వేదికపై మల్టీకలర్ బ్యాక్‌డ్రాప్‌లు, రంగురంగుల గాలిపటాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రేక్షకులు, కంటెస్టెంట్లు, బాటా వాలంటీర్ల సంప్రదాయ దు-స్తులు, వారి అలంకరణలు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం నోరూరించే విందు భోజనంతో ప్రారంభమైంది. 36కు పైగా వంటకాలతో సంక్రాంతి విందు భోజనం వండి వార్చారు. సంప్రదాయ తెలుగు మిఠాయిలు, తినుబండారాలు, పచ్చళ్లు, పొడి, పులిహోర, పనసపట్టు పలావ్, పెరుగన్నం, గుత్తి వంకాయ, బెండకాయ్ ఇగురు, ముద్ద పప్పు, దప్పలం, వడియాలు, కిల్లీ (పాన్)లతో పాటు ఇతర ఆహార పదార్థాలతో ఆహూతులకు తెలుగింటి విందు భోజనం వడ్డించారు. బిర్యానీ జంక్షన్ వారు తయారు చేసిన ఈ రుచికరమైన విందు భోజనాన్ని.. ముఖ్యంగా స్వీట్స్, స్నాక్స్‌ను అతిథులు నోరారా ఆస్వాదించారు అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (ఏఐఏ) భారత గణతంత్ర దినోత్సవాన్ని కూడా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు హాజరై అతిథులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ కె.శ్రీకర్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. డిప్యూటీ కాన్సుల్ జనరల్ రాకేష్ అడ్లఖాతో



పాటు 25 మంది అధికారులు కూడా హాజరయ్యారు. కాంగ్రెస్ మ్యాన్ శామ్ లికార్డో ఆఫీస్ రిప్రజెంటేటివ్గా కాంగ్రెస్ మ్యాన్ రో ఖన్నా హాజరు కాగా... అసెంబ్లీ సభ్యులు యాష్ కల్రా, అలెక్స్ లీ, సూపర్ వైజర్లు ఒట్టో లీ, ఎలీసా మార్క్ వెజ్.. మేయర్లు రాజ్ సాల్వన్, కార్మెన్ మోంటానో, ల్యారీ క్లైన్, మైక్ హానోన్, సెర్గియో లోపెజ్, లియాంగ్ చావో.. కౌన్సిల్ మెంబర్లు మురళీ శ్రీనివాసన్, డెస్టీ క్యాంప్ బెల్, కేథీ కింబర్లిన్, యాజింగ్ ఝూంగ్, ఎల్వెలిన్ ఛౌ, యాంగ్ షావో, రేమండ్ లియూ, రాజ్ చహల్, శ్రీధర్ వెరోస్, విలియం లాం.. స్కూల్ బోర్డ్ మెంబర్స్ అను నక్కా, రీనా నాయర్ లతో పాటు పలువురు అధికారులు ఈ ఈవెంట్ కు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి వచ్చిన వారందర్నీ ఉద్దేశించి కాన్సుల్ జనరల్ డాక్టర్ శ్రీకర్ రెడ్డి మాట్లాడారు. వారికి సంక్రాంతి, భారత 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇండియా కమ్యూనిటీ సెంటర్ కో ఫౌండర్ తలత్ హసన్, సీఈవో మనోజ్ గోయల్, మిగతా %×జజ% సభ్యులకు బృందం ధన్యవాదాలు తెలిపింది. చిన్నారుల డ్యాన్స్, పాడిన దేశభక్తి గీతాలు, పాటల పల్లకి తదితర ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తానా, బాటా ద్వారా తెలుగు భాషను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన తెలుగు "పాఠశాల" విద్యార్థులు చేసిన స్కిట్ అలరించింది. పెద్దలకు రంగవల్లి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. %ఋ×ఋ% ఐడల్ (పాటల పోటీ) కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈస్ట్ బే కరోకే కరోకే బృందాలు సంయుక్తంగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ గ్రాండ్ ఈవెంట్కి పలు వ్యాపార సంస్థలు, పలువురు వ్యాపారవేత్తల నుంచి భారీ మద్దతు, స్పాన్సర్ షిప్ లభించింది. 'పవర్డ్ బై' స్పాన్సర్ రియల్టర్ నాగరాజ్ , అన్నయ్యగోల్డ్ స్పాన్సర్ 'శ్రీని గోలీ రియల్ ఎస్టేట్స్' ఇతర స్పాన్సర్లు రియల్టర్ శిఖా కపూర్, ఇన్ స్టా సర్వీస్, పీఎన్ జీ జ్యువెలర్స్, MCS మాస్టర్ క్లాస్ అండ్ మహాకాల్ టెంపుల్ వాలంటీర్లు కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బే ఏరియా తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ కొమరగిరి ధన్యవాదాలు తెలిపారు. శివ కడా, వరుణ్ ముక్క, హరి సన్నిధిలతో కూడిన BATA ఎగ్జిక్యూటివ్ కమిటీ, రవి తిరువీధుల, కామేష్ మల్ల, శిరీష బత్తుల, యశ్వంత్ కుదరవల్లి, సుమంత్ పుసులూరితో కూడిన 'స్టీరింగ్ కమిటీ', శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, తారక దీప్తిలతో కూడిన 'సాంస్కృతిక కమిటీ', సందీప్ కేదార్ శెట్టి, సురేష్ శివపురం, రవి పోచిరాజులతో కూడిన 'లాజిస్టిక్స్ టీమ్' సంకేత్, ఉదయ్, ఆది, గౌతమి, సింధూరలతో కూడిన యూత్ కమిటీ, కల్యాణి, కృష్ణప్రియ, దీప్తి, స్రవంతిలతో కూడిన ఆర్ట్ అండ్ డిజైన్ కమిటీలను కొండల్ కొమరగిరి సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన BATA 'సలహా మండలి' సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పల, ప్రసాద్ మంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, కళ్యాణ్ కట్టమూరి, హరినాథ్ చీకోటి అభినందనలు తెలిపారు.






# ఉల్లాసంగా టాంటెక్స్ సంక్రాంతి సంబరాలు





ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ఆధ్వర్యంలో ఇర్వింగ్ సిటీ లోని ఇర్వింగ్ ఆర్ట్స్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ "సంక్రాంతి సంబరాలు" ఆహూతులు మెచ్చే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతోఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ 2025 అధ్యక్షులు శ్రీ చంద్ర శేఖర్ పొట్టిపాటి మరియు సాంస్కృతిక సమన్వయకర్త దీప్తి సూర్యదేవర ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆహూతులే కాకుండా సుమారు 150 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం,అచ్చమైన తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా వీనులవిందైన పాటలతో , తెలుగింటి ఆచారాలను వాటిలోని విశిష్టత ఉట్టిపడేలా ఈ సంక్రాంతి సంబరాలలో సంగీత, నృత్య అంశాలకు పెద్ద పీట వేయడం జరిగింది. తొలుత కల్చరల్ చెయిర్ దీపికా రెడ్డి స్వాగత వచనాలు పలికారు .కరుణాకర్ గద్దె కొరియో గ్రాఫరుగా రిషిత్ విఠల్ గద్దె భక్తిరస గీతాన్ని ఆలపించడం ఇంకా భాను పావులూరి కొరియోగ్రాఫరుగా చిరంజీవులు చరణ్ పావులూరి,భాను పావులూరి అమెరికా జాతీయ గీతం వినిపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రసిద్ధ ప్రధాన వ్యాఖ్యాతలు వీణ యలమంచిలి మరియు శ్రీనివాస్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి యాంకర్లుగా వ్యవహరించారు. విశేషంగా ఇన్స్టా గ్రాము రీల్స్ పోటీ లో అనేక మంది పాల్గొనడం ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతు లివ్వడం కార్యక్రమానికె ఒక హై లైట్ . సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభసూచికగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంప్రదాయ సంక్రాంతి సంబరాల జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది.. సాంస్కృతికప్రదర్శనలలో భాగంగా మన్వితా రెడ్డి బృందం "మూషిక వాహన ""శాస్త్రీయ నృత్యం ,,చంద్రిక అద్దంకి బృందం "పల్లె పండుగ 'జానపద నృత్యం ,సింధూజ ఘట్టమనేని బృందం "ధ్యానశ్లోకం బృంద" భరతనాట్యం, ,హర్షిత మారుబోయిన బృందం 'గర్ల్స్ ఆఫ్ గెలాక్సీ" చలన చిత్రనృత్య గీతాల సమాహారం,వినీల చిట్లూరు బృందం "బ్యూటిఫుల్ బటర్ ఫ్లయ్స్" జానపద నృత్యం,రాజేశ్వరి అన్నం బృందం "గోవిందాశ్రిత గోకుల బృంద"శాస్త్రీయ నృత్యం,,శోభా ప్రత్తి బృందం "తెలుగింటి నక్షత్రాలు"చలన చిత్ర సంగీత నృత్య గీతాలసమాహారం,జై షీలా శెట్టి బృందం "జయ జనార్ధనా కృష్ణా"శాస్త్రీయ నృత్యం ,పద్మా శొంఠిబృందం "గణపతి భజన "శాస్త్రీయ నృత్యం,ఉషా మాసారపు "మిర్చి డ్యాన్సు"చలన చిత్ర నృత్య గీతాల సమాహారం ,శ్రీదేవి యడ్లపాటి బృందం "కొండలలో నెలకొన్న.."శాస్త్రీయ నృత్యం,"శోభా తీగల బృందం "సంక్రాంతికి వస్తున్నాము"చలన చిత్ర సంగీత నృత్య గీతాల సమాహారం,సుజావంతి శ్రీనివాసన్ బృందం "కృష్ణ లీల "శాస్త్రీయ నృత్యం,శాంతి నూతి బృందం " బాలయ్య 50 వసంతాల వేడుకలు"చలన చిత్ర సంగీత నృత్యగీతాల సమాహారం,స్వప్నశ్రీ చకోటి బృందం"గొల్లభామలు -కృష్ణ"శాస్త్రీయ నృత్యం,,కల్యాణి ఆవులబృందం "కొయిలారే" శాస్త్రీయ నృత్యం,,హర్షద మాశెట్టి బృందం"క్వీన్ స్ యు నైట్"చలన చిత్ర సంగీత నృత్యగీతాల సమాహారం వీక్షకులను ఎంతగానో అలరించాయి.

టాంటెక్స్ తక్షణ పూర్వాధ్యకులుశ్రీ సతీష్ బండారు తనకు సహకారం అందించిన క్రిందటి సంవత్సరం కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. 2025 పాలక మండలి అధిపతి డాక్టర్ తిరుమల రెడ్డి కొండా 2025 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు తొలుత 2025 వ సంవత్సరానికి ఎన్నికైన అధ్య క్ష కార్యదర్శిలతో పాటు పాలక మండలి,మరియు కార్యనిర్వాహక బృందాన్ని సభకు పరిచయం చేయడం జరిగింది.తదుపరి, 2025 వ సంవత్సరానికి టాంటెక్స్ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ చంద్ర శేఖర్ పొట్టిపాటి మాట్లాడుతూ అసంఖ్యాకమైన తెలుగు వారి సమాజ శ్రేయస్సే ధ్యేయంగా అవిశ్రాంతంగా పనిచేయడానికి నేను కట్టుబడి ఉన్నానన్నారు .టాంటెక్స్ సంస్థ 1986 లో స్థాపించబడినప్పటి నుండి మూడు దశాబ్దాలుగా తెలుగు సంస్కృతి, భాష, వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించడంతో పాటు ఈ ప్రాంతంలోని తెలుగు మాట్లాడే ప్రజల మధ్య ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి అంకితమైన ఈ గొప్ప సంస్థకు అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు

"సంక్రాంతి సంబరాలు" కార్యక్రమ సాంస్కృతిక సమన్వయకర్త దీప్తి సూర్యదేవర మాట్లాడుతూ ఎంతో ఓపికగా కొన్ని గంటలపాటుకార్యక్రమాన్ని ఆసాంతం తిలకించి వినోదాన్ని ఆస్వాదించిన ప్రేక్షకులకు, అతిథి మహారథులకూ , రుచికరమైన విందు భోజనం వడ్డించిన ఏ 2 బి రెస్టారెంట్ యాజమాన్యంవారికీ ,టాంటెక్స్ సంస్థ మహారాజ పోషకులకు మరియు "సంక్రాంతి సంబరాలు"కార్యక్రమ పోషకులకు పేరుపేరునా కృత్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన జాతీయ మరియు స్థానిక సంస్థల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



# సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

భారత గణతంత్ర దినోత్సవ వేళ సింగపూర్‌లోని ఆర్యసమాజ్ ఆడిటోరియంలో 'జైఎన్టీఆర్ టీమ్' సింగపూర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దాదాపు 500 మంది ఆహూతులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. నందమూరి తారకరామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ ముఖ్య అతిథులుగా తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'జైఎన్టీఆర్ టీమ్ సింగపూర్' తరపున రేణుకుమార్ కన్నెగంటి, సురేష్ మొద్దుకూరి, వెంకట్ భీమినేని, కరుణాకర్ కంచేటిలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత దీప ప్రజ్వలన చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి అతిథులు పూలమాలాలంకరణ చేయడంతో కార్యక్రమం మొదలైంది. ప్రొఫెసర్ బి.వి.ఆర్.చౌదరి, వట్టికూటి శేషగిరి రావులు స్వాగతోపన్యాసం చేసి ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగ విశేషాలను ప్రస్తావించారు. అతిథుల పరిచయం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ చిత్రాల పాటలకు స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతులు చేసిన నృత్యాలు, భరతనాట్యం తదితర కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యుడు భగీరథ సంపాదకత్వంలో వెలువరించిన 'తారకరామం' పుస్తకం, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్దన్ ఎన్టీఆర్‌పై రూపొందించిన 'తెలుగువారి గుండెబలం' వీడియో సాంగ్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ.. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవాడలో ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకల్ని 'నభూతోనభవిష్యతి'గా నిర్వహించిన ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్దన్‌కు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఈ వేడుకల్ని నిర్వహించడానికి టి.డి.జనార్దన్, అట్లూరి అశ్విన్‌లు చొరవ తీసుకోవడం, తెలుగువారందర్నీ సమన్వయం చేసుకోవడం అభినందనీయమన్నారు. మురళీమోహన్ ప్రసంగిస్తూ తనకు అన్నగారితో, తెలుగుదేశం పార్టీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు.





# తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి మల్లిపెద్ది



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి మల్లిపెద్ది బాధ్యతలు స్వీకరించారు. 2025 – 2026 సంవత్సరాల పదవీకాలానికి కొత్తగా ఎన్నికైన బోర్డ్ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.

**కొత్తగా ఎన్నికైన బోర్డు సభ్యులు:**

బోర్డ్ సభ్యులుగా డా. నరసింహారెడ్డి దొంతిరెడ్డి, కవితా రెడ్డి, సహోదర్ పెద్దిరెడ్డి, డా. దివాకర్ జంధ్యం, శివారెడ్డి కొల్ల, మనోహర్ బొడ్కె, ప్రదీప్ మెట్టు, సురేశ్ రెడ్డి వెంకన్నగరి ఉన్నారు.వీరితో పాటు నిశాంత్ సిరికొండ, అమిత్ రెడ్డి సురకంటి, గణేశ్ మాధవ్ వీరమనేని, స్వాతి చెన్నూరి, ఉషారెడ్డి మన్నం, సంతోష్ గంటారం, నరసింహ పెరుక, కార్తిక్ నిమ్మల, శ్రీకాంత్ రెడ్డి గాలి, అభిలాష్ రెడ్డి ముదిరెడ్డి, మయూర్ బండారు, రంజిత్ క్యాతం, అరుణ్ రెడ్డి అర్కల, రఘునందన్ రెడ్డి అలుగుబెల్లి, దిలీప్ వాస, ప్రదీప్ బొద్దు, ప్రభాకర్ మదుపాటి, నరేంద్ర దేవరపల్లి, ప్రవీణ్ సామల, ప్రవీణ్ చింట, నరేశ్ బైనగరి, వెంకట్ అన్నపరెడ్డి కొత్తగా బోర్డ్ సభ్యులుగా నియమితులయ్యారు.కొత్త బోర్డు సభ్యులకు టీటీఏ వ్యవస్థాపకుడు డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి, సలహా మండలి ఛైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, కో-ఛైర్మన్ డాక్టర్ మోహన్ రెడ్డి పాటలోళ్ల, సభ్యుడు భరత్ రెడ్డి మాదాది, అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెద్ది, మాజీ అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ రెడ్డితో పాటు బోర్డు సభ్యులకు స్వదేశం, స్వరాష్ట్రం నుంచి అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.




# అతి పెద్ద హిందూ ఆలయం ప్రారంభం.. ఎక్కడో తెలుసా?

దక్షిణార్ధగోళములో అతి పెద్ద హిందూ ఆలయం, సాంస్కృతిక సముదాయం దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో పాల్గొనేందుకు వందలాది మంది హిందూ భక్తులు హాజరయ్యారు. దక్షిణాఫ్రికా జనాభాలో హిందువులు కేవలం రెండు శాతం మాత్రమే ఉన్నప్పటికీ దేశంలోని భారతీయ సమాజంలో అత్యధికులు హిందూ మతాన్నే అనుసరిస్తారు. 82 ఏళ్ల ఆధ్యాత్మిక నాయకుడు, బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ(బాప్స్)కు చెందిన మహంత్ స్వామి మహరాజ్ నేతృత్వంలో జరిగిన ఆలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తెల్లవారుజామునే ఆలయానికి చేరుకున్నారు. దక్షిణార్ధగోళములోనే ఈ ఆలయం అతి పెద్ద హిందూ సాంస్కృతిక సముదాయంగా బాప్స్ అభివర్ణించింది.



# కువైట్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం ఇండియన్ ఎంబసీలో (జనవరి 26న) 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కువైట్‌లోని భారతీయ కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యాయి. ఈ సందర్భంగా భారత రాయబారి డాక్టర్ హెచ్. ఇ. ఆదర్శ్ స్వైకా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, భారత రాష్ట్రపతి జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని చదివి వినిపించారు. అంతకుముందు రాయబార కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

భారత దేశం, కువైట్ మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాన్ని ఈ సందర్భంగా స్వైకా గుర్తుచేశారు. కువైట్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులకు రాయబార కార్యాలయం అన్ని వేళలా సహాయాన్ని అందజేస్తుందని హామీ ఇచ్చారు. భారతీయులకు సహాయం అందించడానికి రాయబార కార్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. మీ సహాయం కోసం మా వద్ద 24 గంటల వాట్సాప్ నంబర్లు ఉన్నాయి. మీ పరిష్కారం కాని ఏవైనా సమస్యలను వినడానికి మా వారపు బహిరంగ సభలో నేను వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటాను స్వైకా చెప్పారు. భారతీయ పౌరులందరూ ఈ దేశ నియమనిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ పర్యటన ఇండో-కువైట్ సంబంధాన్ని మరింత పెంచిందని స్వైకా తెలిపారు. అనంతరం భారతీయ కమ్యూనిటీ సభ్యుల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" తో 'మీట్ అండ్ గ్రీట్'

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో జనవరి నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ (GIIS) స్కూల్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఐటీ/ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ఇండస్ట్రీస్ & కామర్స్/లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ జయవీర్ కుందూరు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు/బాన్సువాడ ఎం ఎల్ ఏ/ మాజీ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ డాక్టర్ రోహిన్ కుమార్ రెడ్డి ని అతిధి మర్యాదలతో తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి,పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్, అధ్యక్షులు గడప రమేష్ బాబు , ముఖ్య అతిధులు మరియు సింగపూర్ తెలుగు ప్రజల సమక్షంలో ఆహ్వానించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. చిన్నారుల నృత్యప్రదర్శనతో మరియు స్వాగత గీతంతో ఆహ్వానించారు. తరువాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) అధ్యక్షులు శ్రీ గడప రమేష్ స్వాగత ప్రసంగంతో తెలంగాణ కల్చరల్ సొసైటీ స్థాపన మరియు తెలుగు సంప్రదాయాలను, ఆచారాలను, ఆధ్యాత్మిక తత్వాలను భావితరాలకు అందించే కృషిలో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించడం జరిగింది. తెలంగాణ మీద ఉన్నప్రేమను చూపించడానికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి , IT మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి , రోహిన్ కుమార్ రెడ్డి కి, మరియు ఇతర సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

అదేవిధంగా తెలంగాణ కల్చరల్ సొసైటీకి వెన్నంటి ముందుండి నడిపించి తమ సహాయ సహకారాలను ఎల్లవేళల అందించే వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి కి, పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్ కి, NRI Cell మంద భీం రెడ్డి కి, GTA గ్లోబల్ ఛైర్మెన్ శ్రీ కల్వల విశ్వేశర్ రెడ్డి కి, GIIS ఛైర్మెన్ శ్రీ అతుల్ తెమూర్ణికర్ కి, శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ కి అంతే కాకుండా ఈ కార్యక్రమానికి సహకరించిన






# అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన త్రిష

అండర్ 19 ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 భారత్ గెలుచుకున్న విషయం తెలిసిందే. భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన భీకర పోరులో భారత జట్టు విజయ దుందుభి మోగించింది. బ్యాటిగ్, బౌలింగ్, ఫీల్డింగ్ లో అద్భుతమైన ప్రతిభ కనబర్చి చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ లో తెలుగు తేజం గొంగిడి త్రిష అసాధారణ ప్రతిభ కనబర్చింది. 32 బంతుల్లో 44 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచింది. బౌలింగ్ లోనూ సత్తా చాటి మూడు వికెట్లను ఖాతాలో వేసుకుంది.స్వదేశానికి చేరుకున్న అండర్ 19 విమెన్ ప్లేయర్స్ కు శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ఘన స్వాగతం పలికారు. గొంగిడి త్రిష, ద్రితి కేసరి. వీరితో పాటు టీమ్ హెడ్ కోచ్ నూసిన్, ఫిట్నెస్ ట్రైనర్ శాలిని కూడా వచ్చారు. ఈ సందర్భంగా వారికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. భారత్ ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన వారిపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**అండర్ 19 ప్రపంచ కప్ పోటీల్లో రాణించిన గొంగడి త్రిషకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం**

అండర్ 19 ప్రపంచ కప్ పోటీల్లో అద్భుతంగా రాణించి ప్రపంచ క్రికెట్ వేదిక పై తెలంగాణ సత్తా చాటిన గొంగడి త్రిష తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె ప్రతిభకు బహుమతిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోటి రూపాయల నజరానా ప్రకటించారు. క్రికెట్ లో త్రిష మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ అండర్ 19 వరల్డ్ కప్ టీం మెంబర్ తెలంగాణ కు చెందిన ధృతి కేసరి, టీం హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినిలకు తలా పది లక్షల రూపాయల చొప్పున నజరానా ప్రకటించారు.



## శ్రీశ్రీ రవి శంకర్ చేతుల మీదుగా కన్నప్ప నుంచి శివా శివా శంకరా పాట విడుదల

మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం. మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా శివా శివా శంకరా అంటూ సాగే తొలిపాటను విడుదల చేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ బెంగళూరులో ఈ గీతాన్ని విడుదల చేశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరచిన ఈ గీతానికి రామజోగయ్యశాస్త్రి సాహిత్యాన్ని అందించారు. విజయ ప్రకాష్ ఆలపించారు. ఈ పాటను పండిట్ రవిశంకర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందని, ఇదొక గొప్ప ఆధ్యాత్మిక అనుభవమని మోహన్ బాబు పేర్కొన్నారు. కన్నప్ప చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది.






## శ్రీలీలకు బాలీవుడ్ బంపరాఫర్

పుష్ప-2 లో ఐటెంసాంగ్ కిస్సిక్ కథానాయిక శ్రీలీల జాతకాన్నే మార్చివేసింది. ముఖ్యంగా ఈ పాటతో ఉత్తరాది యువతరంలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుందీ అమ్మడు. దీంతో బాలీవుడ్ వరుస అవకాశాలు వరిస్తున్నాయి. ఇప్పటికే యువహీరో ఇబ్రహీమ్ అలీఖాన్ సరసన ఓ చిత్రంలో నాయికగా నటిస్తున్నది శ్రీలీల. ఆమెకిది తొలి హిందీ చిత్రం. తాజాగా ఈ భామ బాలీవుడ్ లో భారీ ఆఫర్ను దక్కించుకుంది. అగ్ర హీరో కార్తిక్ ఆర్యన్ సరసన కథానాయికగా నటించనుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తారు. తొలుత త్రిప్తి డిమ్రీని కథానాయికగా ఎంపిక చేయగా, చివరి నిమిషంలో ఆమెను తప్పించి శ్రీలీలను ఖరారు చేశారు. మార్చిలో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ఆషికీ-3 లో అవకాశం రావడం పట్ల శ్రీలీల ఆనందం వ్యక్తం చేసింది. బాలీవుడ్లో తన కెరీర్ కు బ్రేక్ ఇచ్చే చిత్రమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.



## 14న 'లైలా'

విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకుడు. షైన్‌స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మించారు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని కొన్ని ఎపిసోడ్స్‌లో విశ్వక్‌సేన్ లైలా అనే లేడీ గెటప్‌లో కనిపించనున్నారు. దీంతో ఈ సినిమా ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేస్తున్నది. బ్యూటీపార్లర్ నడుపుతున్న సోనూ మోడల్ ఓ ఎమ్మెల్యే హత్య కేసులో ఇరుక్కుంటాడు. దీంతో అతని మనుషులు సోనూను చంపేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. వారి బారి నుంచి రక్షించుకోవడానికి సోనూ లైలాగా లేడీ గెటప్‌లోకి మారిపోతాడు. ఈ నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం నవ్వుల్ని పంచింది. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ 'లైలా మీ అందరిని తప్పకుండా నవ్విస్తుంది. లైలా గెటప్ వేసుకోవడానికే రెండు గంటల సమయం పట్టేది. 'నా తొలి సినిమా 'బట్టల రామస్వామి బయోపిక్' 2021లో ఓటీటీ రిలీజై ప్రేక్షకాదరణ పొందింది. ఆ తర్వాత ఓ యూనిక్ కథతో రావాలనుకున్నాను. హీరో లేడీ గెటప్ వేయడం యూనిక్ కాన్సెప్ట్. క్యారెక్టరైజేషన్ సరిగ్గా కుదిరితే అద్భుతంగా వస్తుంది. అందుకే రీసెర్చ్ చేసి ఈ కథ రాశా.' అని దర్శకుడు రామ్‌నారాయణ్ అన్నారు. 'బ్యూటీపార్లర్‌లో పనిచేసే ఓ మేల్ క్యారెక్టర్.. పరిస్థితుల ప్రభావం వల్ల ఫిమేల్‌గా గెటప్ మార్చుకోవాల్సొస్తే ఎలావుంటుంది? అనే ఆలోచనతో ఈ కథ రాశా. కథ నచ్చి సాహు గారపాటి తీయడానికి ముందుకొచ్చారు. ఇద్దరుముగ్గురు హీరోలకు కథ వినిపించాం. లేడీ కేరక్టర్ అనగానే వెనక్కు తగ్గారు. చివరకు సాహుగారే విశ్వక్ పేరు సూచించారు. ఆకాంక్షశర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్నందించారు.

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# సుమధుర ప్రాజెక్ట్ 'పలాయిస్ రాయల్'













**Sumadhura Palais Royale**
Khajaguda, Hyderabad,
Telangana 500075
https://sumadhurapalaisroyale.com

దక్షిణాదిలో రియల్ రంగంలో తనదైన ప్రాజెక్టులతో కస్టమర్ల నమ్మకాన్ని సంపాదించుకున్న సుమధుర గ్రూప్ ఎన్నో ప్రాజెక్టులతో టాప్ లో నిలుస్తోంది.సుమధుర గ్రూప్ బెంగళూరు, హైదరాబాద్ లలో ల్యాండ్ మార్కులు సృష్టిస్తోంది. ప్రీమియర్ ప్రాపర్టీస్ లో ఎంతోమంది కస్టమర్లను సంపాదించుకుంది. గత 25 ఏళ్లుగా సుమధుర రియల్ రంగంలో విజయాన్ని అందుకుంటోంది. విలాసవంతమైన హౌసింగ్ ప్రాజెక్టులను నిర్ణీత సమయానికి అందించడమే కాకుండా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రాజెక్టులనుపూర్తి చేస్తోంది. సరైన ప్రదేశంలో భూమిని సేకరించడంలో నైపుణ్యం, సృజనాత్మకతతో కూడిన ఆర్కిటెక్చర్, ప్రీమియం బ్రాండ్ లను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవడం, కొనుగోలుదారుల ఆకాంక్షలకు అనుగుణమైన ఇంటీరియర్స్, అమ్మకం తర్వాత కూడా సేవలు అందించడం వంటి అంశాలు సంస్థకు మంచి పేరు తీసుకొచ్చాయి. హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్‌లో గణనీయ మార్పులు వచ్చాయని, ప్రస్తుతం కొనుగోలుదారులు హైరైజ్ లగ్జరీ, అల్ట్రా లగ్జరీ ఆస్తుల వైపు చూస్తున్నారని సుమధుర గ్రూప్ ఛైర్మన్, ఎండీ జి.మధుసూదన్ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే తాము ఇప్పుడు ప్రాజెక్టులను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. తాజాగా సుమధుర గ్రూపు హైదరాబాద్‌లో విలాస గృహ ప్రాజెక్ట్ 'పలాయిస్ రాయల్'ను అభివృద్ధి చేస్తోంది.

ఈ ప్రాజెక్ట్‌తో రూ.2,500 కోట్ల ఆదాయం వస్తుందని కంపెనీ భావిస్తోంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు చేరువలో నిర్మిస్తున్న ఈ హైరైజ్ గృహ ప్రాజెక్ట్‌లో కొనుగోలుదార్లకు అద్భుత సదుపాయాలు, సరికొత్త ఫీచర్లతో కూడిన ఇళ్లు అందించనున్నట్లు కంపెనీ తెలిపింది. 7.35 ఎకరాల్లో, 52 అంతస్తులు కలిగిన 3 హైరైజ్ టవర్‌లను కంపెనీ నిర్మిస్తోంది. వీటిల్లో 2.6 మిలియన్ చదరపు అడుగుల నివాస ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. 4, 5 బెడ్‌రూమ్‌లు కలిగిన మొత్తం 523 ఫ్లాట్‌లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్‌లో 5 అంతస్తుల్లో బేస్‌మెంట్ పార్కింగ్ కల్పిస్తున్నారు. 2029 డిసెంబరుకు కొనుగోలుదార్లకు ఫ్లాట్లు అందిస్తామని సుమధుర గ్రూప్ తెలిపింది.

సుమధుర పాలాయిస్ రాయల్ ప్రాజెక్ట్ మరిన్ని వివరాలకు
visit https:// sumadhurapalaisroyale.com/

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹2.2 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall
2 mins from — Balanagar Metro Station
20 mins from — Hitech City
50 mins from — Airport

TG RERA: P02200008770

080 452 48944
asbl.in/landmark


DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS
52000 sq. ft. of indoor amenities
& even more outdoors
ASBL LANDMARK
The Great Upgrade
Sports Zone
For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.
Tranquil Zone
Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.
Kids Zone
Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features
Practical Luxury Zone
Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.
Scan this QR to enjoy the great upgrade!
₹2.2 Cr
ONWARDS
080 452 48944
asbl.in/landmark
TG RERA: P02200008770